క్లుప్తంగా

రేపు డయల్ యువర్ డీఎం

గిద్దలూరు రూరల్: డయల్ యువర్ డీఎం కార్యక్రమం ఈ నెల 27వ తేదీ ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించనున్నట్లు డిపో మేనేజర్ చంద్రశేఖర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్టీసీ పరంగా ప్రయాణికులకు ఇబ్బందులు ఉంటే తెలియజేయాలని ఆయన కోరారు.

పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలి

పొదిలి: శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలని ఎమ్మార్పీఎస్ నాయకులు ముమ్మిడివరం చిన్న సుబ్బారావు మాదిగ డిమాండ్ చేశారు. ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు తొరటి ఆనంద్ మాదిగ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానిక బ్రహ్మయ్య తోటలో నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈఎఫ్ నాయకులు దేవరపల్లి బిక్షాలుమాదిగ, బొంత ఏసుదాసు మాదిగ, కత్తి ఐజాక్‌మాదిగ, తేల జాలారావుమాదిగ, జలదంకి నరసరావుమాదిగ, జనరాజుపల్లి ఆంజనేయులుమాదిగ, తిరివిడి బాబుమాదిగ, వేల్పుల సురేష్‌మాదిగ, నేలపాటి రాజుమాదిగ తదితరులు పాల్గొన్నారు. ఎమ్మార్పీఎస్ పొదిలి మండల అధ్యక్షుడిగా స్థానిక బాప్టిస్ట్‌పాలేనికి చెందిన వేల్పుల సురేష్‌మాదిగ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

నూర్‌బాషాల వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

పెద్దారవీడు: మండల కేంద్రం పెద్దారవీడులో దుదెకుల సింహ గర్జన వాల్‌పోస్టర్‌ను నూర్‌బాషా దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ డి.కాశిం పీరా బుధవారం ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ గుంటూరు పట్టణంలో 29వ తేదీన జరగబోయే నూర్ బాషా దూదేకుల సింహ గర్జనకు తరలి రావాలని పిలునిచ్చారు. ఏఎంసీ వైస్ చైర్మన్ డి.కాశయ్య, సంఘ నాయకులు డి.నాగులమీరావలి, నాసరయ్య, కాశింవలి, మజీన్‌వలి, చిన్న నాసరయ్య, తుమ్మల్, మస్తాన్ పాల్గొన్నారు.

శిరిడీ సాయిబాబా మందిరంలో పూజలు


పూజలు చేస్తున్న భక్తులు

రాచర్ల: మండలంలోని అకవీడులో శిరిడీ సాయిబాబా విగ్రహ ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా శిరిడీ సాయిబాబా నూతన విగ్రహానికి పాలాభిషేకాలు నిర్వహించి వేదపండితుల అధ్వర్యంలో అత్యంత వైభోవంగా శిరిడీ సాయిబాబా నూతన విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. గ్రామంలోని మహిళలు మందిరంలో చేరి సాయిబాబా భజనలు చేశారు. శిరిడీ సాయిబాబా విగ్రహ దాత సూర స్వామిరెడ్డి, మణి కామేశ్వరి దంపతులు, బచ్చిగారి లింగన్న, ఉలాపు లింగన్న, సెట్లం బాలరంగయ్య, దుర్గా రామ్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

సర్వేకు సిద్ధంగా ఉండాలి

కంభం: రాష్ట్ర విద్యాసాధన సర్వేను నవంబర్ 3న సమర్థంగా నిర్వహించాలని మండల విద్యాశాఖాధికారి మాల్యాద్రి అన్నారు. బుధవారం స్థానిక ఎంఈఓ కార్యాలయంలో ప్రధానోపాధ్యాయులతో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. స్టేట్ ఎడ్యుకేషనల్ అచీవ్‌మెంట్ సర్వే కోసం పాఠశాలల్లో కేటాయించిన ఆయా తరగతుల విద్యార్థులు వందశాతం హాజరయ్యేలా చూడాలని, నేటి నుంచి మాదిరి ప్రశ్నపత్రాలు సాధన చేయించాలని తెలిపారు. పరీక్షకు సంబంధించిన విధి విధానాలు వివరించారు. కాంప్లెక్స్ చైర్మన్‌లు బీవీ రామకృష్ణ, ఎం.శామ్యూల్, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్య అందించాలి


శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంఈఓ

తాళ్లూరు (ముండ్లమూరు): విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధించడం మన బాధ్యతని ఎంఈఓ సుబ్బయ్య అన్నారు. స్థానిక మండల విద్యావనరుల కేంద్రంలో బుధవారం హెచ్ఎంలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 3, 6, 9 తరగతులకు టెస్ట్ కండక్ట్ చేయడంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంఈఓ సుధాకరరావు, ట్రైనర్ నరసింహారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి చేయండి

దొనకొండ: పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని ఎంపీడీఓ వి.వసంతరావునాయక్ కోరారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. గ్రామాల్లో ప్రజల సమస్యలు తెలుసుకుని ఉన్నతాధికారులకు తెలియజేయాలన్నారు. ముఖ్యంగా నీటి సమస్యపై దృష్టి పెట్టాలని కోరారు.


గొట్లగట్టులో అమ్మవారి ఉత్సవంలో మహిళల కోలాటం


మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డిని సన్మానిస్తున్న మున్సిపల్ చైర్మన్ కృష్ణ


మార్కాపురంలో కలశాలతో ఊరేగింపు

వైభవంగా ముగిసిన దసరా ఉత్సవాలు

కొనకనమిట్ల: దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా ముగిశాయి. మండలంలోని గొట్లగట్టు, కొనకనమిట్ల, పెదారికట్ల, రేగడపల్లి గ్రామాల్లో విశేష పూజలు చేశారు. మంగళవారం రాత్రి గొట్లగట్టు రామాలయంలో వాసవిమాతకు కుంకుమార్చన నిర్వహించారు. అమ్మవారి గ్రామోత్సవం, కలశాల ఊరేగింపులో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆర్యవైశ్య సంఘ మహిళలు ప్రదర్శించిన కోలాట ప్రదర్శన అలరించింది.

పెద్దదోర్నాల: దసరా శరవన్నవరాత్రి ముగింపు ఉత్సవాల సందర్భంగా శ్రీ వాసవీ మాత అమ్మవారికి బుధవారం రాత్రి పులివాహన ఉత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం గణపతి పూజల అనంతరం అమ్మవారి మూలవిరాట్‌కు మహిళా భక్తులు ఆవు పాలతో క్షీరాభిషేకం చేశారు. అమ్మవారికి ఆలయ అర్చకులు బిదరె రాంప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో మహాన్యాస పూర్వక ఏక రుద్రాభిషేకం, చండీ పారాయణం, అమ్మవారికి ప్రత్యేక పూజలు, సహస్రనామార్చనలు నిర్వహించారు. ఆర్యవైశ్య మహిళా మండలి వారితో ఉదయం 10.30 నుంచి 1 గంట వరకు శ్రీ లలితా సహస్రనామ పారాయణం నిర్వహించారు. స్థానిక శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్సవ కార్యక్రమం వైభవంగా నిర్వహించటంతో ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. మహిషారమర్దిని అలంకారంలో మణిమయ భూషిత అలంకారంలో రంగు, రంగుల విద్యుద్దీపాలతో పులివాహనంపై వాసవీ అమ్మవారి గ్రామోత్సవం జరిగింది. కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. పట్టణంలో పులివాహనం సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్తగా పోలీసులు ఎప్పటికప్పుడు తమ సిబ్బంది ద్వారా ఏర్పాట్లను పర్యవేక్షించారు.

వైభవంగా అమ్మవారి గ్రామోత్సవం

బేస్తవారిపేట: స్థానిక వాసవీ కన్యకా పరమేశ్వరీదేవి శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని పులివాహనంపై ఉంచి మంగళవారం రాత్రి నుంచి బుధవారం తెల్లవారు జాము వరకు గ్రామోత్సవం నిర్వహించారు. రంగు రంగుల ఎలక్ట్రికల్ బల్బులతో అలంకరించిన వాహనంపై అమ్మవారి ఉత్సవం వైభవంగా చేశారు. ఫుల్‌బ్యాండ్ సెట్, బాణసంచా కాల్చుతూ, భక్తిరసమైన నృత్య గానాలతో పట్టణంలోని పురవీధుల్లో గ్రామోత్సవం జరిపించారు.

కంభం: దసరా శరన్నవరాత్రుల్లో భాగంగా బుధవారం స్థానిక అమ్మవారిశాలలో అమ్మవారు మహిశాసురమర్ధిని అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం కలశాలతో గ్రామోత్సవం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిశాలలో ప్రత్యేక పూజలు చేశారు. రాత్రికి వైభవంగా గ్రామోత్సవం నిర్వహించనున్నారు.

వాసవీ మాతకు ప్రత్యేక పూజలు

మార్కాపురం: దసరా శరన్నవరాత్రుల్లో భాగంగా పట్టణంలోని అమ్మవారిశాలలో వాసవీ మాతను వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు, మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, కోశాధికారి రామడుగు రమేష్ తదితరులు జంకెకు తీర్థ ప్రసాదాలు అందించారు. 500 మంది మహిళలతో కలశాల ఊరేగింపు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.

గిద్దలూరు రూరల్: పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం అమ్మవారి గ్రామోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దసరశరన్నవరాత్రుల ముగింపు సందర్భంగా ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం పట్టణంలోని పలు వీధులల్లో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో ఉంచి గ్రామోత్సవం చేశారు. ఈ సందర్భంగా భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.


ప్రత్యేక అలంకరణలో అమ్మవారు


కంభం: మహిషాసురమర్ధిని అలంకరణలో అమ్మవారు


పులి వాహనంపై అమ్మవారి ఊరేగింపు



జగనన్న ఆరోగ్య సురక్షను ఉపయోగించుకోండి


మార్కాపురంలో ఐసీడీఎస్ స్టాల్‌ను పరిశీలిస్తున్న చైర్మన్, వైస్ చైర్మన్


పెద్దనాగులవరంలో మందులు పంపిణీ చేస్తున్న ఎంపీడీఓ చందన

మార్కాపురం టౌన్: మార్కాపురం పట్టణ ప్రజలు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఉపయోగించుకోవాలని మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్ కోరారు. బుధవారం పట్టణంలోని జెడ్పీ బాలికోన్నత పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన వైద్య శిబిరాన్ని పరిశీలించారు. ఐసీడీఎస్ పౌష్టికాహార స్టాల్‌ను సందర్శించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు చాతరాజుపల్లి శ్రీనివాసులు, కౌన్సిలర్ చాటకొండ చంద్ర, పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి పత్తి రవి చంద్ర తదితరులు పాల్గొన్నారు.

మార్కాపురం రూరల్: మండలంలోని పెద్ద నాగులవరంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఎంపీడీఓ తోట చందన పర్యవేక్షించారు. మెడికల్ ఆఫీసర్ హిమబిందు, జయభారతి, రాహుల్‌రెడ్డి, కిశోర్‌కుమార్ ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈఓఆర్డీ రామ్మోహన్‌రెడ్డి, సర్పంచ్ వీరబాబు, వైఎస్సార్ సీపీ నాయకుడు బుల్లి, పంచాయతీ కార్యదర్శి హబీబ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళల జీవనోపాధిపై ప్రత్యేక దృష్టి


మాట్లాడుతున్న ఏపీఎం హనుమంతరావు

మార్కాపురం రూరల్: రాష్ట్ర ప్రభుత్వం వైఎస్సార్ క్రాంతి పథం ద్వారా పొదుపు సంఘాల మహిళలకు జీవనోపాధి కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారించిందని ఏపీఎం రమేష్‌బాబు పేర్కొన్నారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో వీఓఏలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఏపీఎం మాట్లాడుతూ.. ప్రభుత్వం మహిళలకు సబ్సిడీపై ఇస్తున్న ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, గొర్రెలు, గేదెలు, మేకల యూనిట్లతో ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. స్త్రీనిధి, ఉన్నతి రుణాలు సకాలంలో చెల్లించాలన్నారు. సీసీలు మనోకుమారి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

మహిళల సుస్థిర ఆదాయం పెంచాలి

ముండ్లమూరు: మహిళా సంఘాలలోని ప్రతి మహిళ సుస్థిర ఆదాయాన్ని పెంచేందుకు అవసరమైన అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోందని వైఎస్సార్ కేపీ ఏపీఎం హనుమంతరావు తెలిపారు. స్థానిక ఆ సంస్థ కార్యాలయంలో బుధవారం గ్రామ సంఘ ప్రతినిధులు, సహాయకులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పంచాయతీలో నేటి నుంచి గ్రామ సభలు ఏర్పాటు చేసి పాడిపరిశ్రమ, ఆహార ఉత్పత్తుల తయారీపై ఆసక్తి ఉన్న మహిళలను ఎంపిక చేయాలన్నారు. రెండు లక్షలకుపైగా రుణం తీసుకున్న వారందరికీ 35 శాతం రాయితీపై రుణం మంజూరు చేయనున్నట్లు చెప్పారు. గ్రామ సభల ద్వారా లబ్ధిదారుల ఎంపిక కోసం అర్హుల నుంచి వివరాలు సేకరించాలన్నారు. ఈ సభలకు తప్పనిసరిగా ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేయాలన్నారు. సమావేశంలో సిబ్బంది మోహనరావు, డేవిడ్, గురవయ్య, గ్రామ సంఘ సభ్యులు, సహాయకులు పాల్గొన్నారు.

సబ్సిడీ రుణాలకు దరఖాస్తుల ఆహ్వానం

తర్లుపాడు: మహిళా సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్న ప్రభుత్వం తాజాగా సబ్సిడీతో కూడిన రుణాలు మంజూరు చేసినట్లు వైఎస్సార్ క్రాంతి పథం ఏపీఎం డి.పిచ్చయ్య బుధవారం వెల్లడించారు. స్థానిక వెలుగు కార్యాలయం ఆవరణలో వీఓఏలు, గ్రామ సంఘ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఏపీఎం మాట్లాడుతూ.. సభ్యులు తమ దరఖాస్తులను వీఓఏలకు లేదా ఏపీఎం కార్యాలయంలో అందజేయాలని సూచించారు. జగనన్న బడుగు వికాసం, పీఎంఈజీపీ, పీఎంఎఫ్ఎంఈ తదితర ప్రాజెక్టులపై మహిళలకు అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎల్‌సీ నాగభూషణం, సమాఖ్య అధ్యక్షురాలు, కార్యదర్శి, సీసీ తదితరులు పాల్గొన్నారు.

తపాలా ఉద్యోగులకు బోనస్ ఇవ్వాలి


నిరసన వ్యక్తం చేస్తున్న పోస్టల్ ఉద్యోగులు

మార్కాపురం టౌన్: తపాలా ఉద్యోగులకు బోనస్ వెంటనే మంజూరు చేయాలని ఆలిండియా పోస్టల్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూనె రమణారెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. దేశవ్యాప్త నిరసనలో భాగంగా బుధవారం మార్కాపురం ప్రధాన తపాలా కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 1980 నుంచి 2019 వరకు తపాలా ఉద్యోగులు దసరా పండుగ ముందు బోనస్ ఇచ్చేవారని, 2020 నుంచి తాము నిరసన కార్యక్రమాలు చేపట్టిన తర్వాతే ఇస్తున్నారన్నారు. ఉద్యోగుల పట్ల ఇంత వివక్ష మంచిది కాదన్నారు. కరోనా సమయంలో నిలిపివేసిన 18 నెలల కరువు భత్యాన్ని ఇవ్వాలని కోరారు. ఎన్ఎఫ్‌టీఈ, ఏఐపీఈయూ గుర్తింపును పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ సెక్రటరీ అర్షద్‌ఖాన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ రవి, సుబానీ తదితరులు పాల్గొన్నారు.


పురుగుమందు తాగి రైతు ఆత్మహత్య

తర్లుపాడు: పురుగుమందు తాగి రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన మండలంలోని మేకలవారిపల్లిలో బుధవారం జరిగింది. వివరాల్లోకి వెళితే...గ్రామానికి చెందిన జె.గాలయ్య (40) గ్రామంలో 4 ఎకరాలు పొలం కౌలుకు తీసుకుని పత్తి, మిర్చి సాగుచేశాడు. వర్షాలు లేకపోవడంతో పైర్లు ఎండిపోవడంతో పాటు పెట్టుబడులు రావనే ఆందోళన చెందాడు. ఈ క్రమంలో బుధవారం పొలంలో పురుగుమందు తాగాడు. తోటి రైతులు, కుటుంబసభ్యులు గుర్తించి వెంటనే మార్కాపురం పట్టణంలోని ప్రైవేట్ వైద్యశాలకు తరలించగా. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సుధాకర్ తెలిపారు.

మహిళలకు ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు

పొదిలి: ప్రధాన మంత్రి ఉజ్వల యోజన కింద మహిళలకు ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేస్తున్నట్లు స్థానిక ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకుడు సాయి రాజేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెల్లరేషన్ కార్డు, కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు జెరాక్సులు, బ్యాంక్ పాస్ బుక్, మొబైల్ నంబర్, మూడు పాస్‌పోర్ట్ ఫొటోలతో కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సాయి రాజేశ్వరరావు కోరారు.

రికార్డులు సక్రమంగా నిర్వహించాలి


రికార్డులు తనిఖీ చేస్తున్న ఎంఈవో ఇందిరప్రసాద్

పుల్లలచెరువు: మండలంలోని రాచకొండ ఎలిమెంటరీ పాఠశాలను ఎంఈవో ఇందిర ప్రసాద్ బుధవారం తనిఖీ చేశారు. పాఠశాలలోని రికార్డులు తనిఖీ చేశారు. విద్యార్థులకు అందజేసిన జేవీకే కిట్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం రుచిగా, శుచిగా ఉండాలన్నారు. ప్రభుత్వం సూచించిన మెనూను అమలు చేయాలని ఆదేశించారు. వంట చేసే ప్రాంతం కూడా శుభ్రంగా ఉండాలన్నారు. మధ్యాహ్న భోజన విషయంలో రాజీ వద్దని, రోజూ ఉపాధ్యాయులు రుచి చూడాలన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

పెద్దారవీడు: ఆర్థిక, సాంకేతిక అక్షరాస్యతపై అవగాహన కలిగి ఉండాలని ఇన్‌చార్జి బ్యాంక్ మేనేజర్ లక్ష్మణ్ అనిల్‌కుమార్ అన్నారు. హనుమాన్ జంక్షన్ కుంట ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో చట్లమిట్లలో సైబార్ మోసాలపై బుధవారం అవగాహన కల్పించారు. బ్యాంక్ మేనేజర్ మాట్లాడుతూ లబ్ధిదారులు బ్యాంక్‌లో తీసుకున్న రుణాలు సకాలంలో కడితే మళ్లీ రుణాలు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఇంటర్‌నెట్ బ్యాంకింగ్, ఈ ఫిక్సింగ్ డిపాజిట్లు, డీజీ ఖాతా, వ్యవసాయ, హౌసింగ్ రుణాలు, సీనియర్ డిపాజిట్లు, డ్వాక్రా మహిళలకు ఇస్తున్న రుణాల వడ్డీ రేట్లపై అవగాహన కల్పించారు. క్యాషియర్ సాయితేజస్విని, సిబ్బంది హరినారాయణ, హర్షవర్ధన్, ఇస్మాయిల్, గ్రామస్తులు పాల్గొన్నారు.

రికవరీ అధికారి కార్యాలయము - II, డెబ్ట్స్ రికవరీ ట్రిబ్యునల్
ఆర్థిక సేవల శాఖ, ఆర్థిక మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వము,
31-31-21, నారాయణ భవనం, సాయిబాబా వీధి, దాబా గార్డెన్స్, విశాఖపట్నం - 530020
టెలిఫోన్ నెం.: 0891-2957045 ఈ-మెయిల్: ro2.drtvpatnam@gmail.com

ముందస్తు అమ్మకం ప్రకటన మరియు ఈ-వేలం అమ్మకం ప్రకటన
(ఆదాయ పన్ను చట్టం 1961కు రెండవ షెడ్యూలులో రూల్ 52(2) క్రింద)
ఆర్.పి.నెం.62/2009 ఇన్ ఓ.ఏ.నెం.361/2003 మరియు ఆర్.పి.నెం.99/2012 ఇన్ ఓ.ఏ.నెం.155/2008

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఈ-ఆంధ్రా బ్యాంక్), ఎర్నాకులం శాఖ, కేరళ మరియు మెస్సర్స్ యూనిక్యూ ఎంటర్‌ప్రైజెస్ మరియు ఇతరుల మధ్య ఓ.ఎ.నెం.361/2003లో తేది.02.09.2004న రికవరీ సర్టిఫికేట్ నెం.62/2009 మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఈ-ఆంధ్రా బ్యాంక్), ఎర్నాకులం శాఖ, కేరళ మరియు మెస్సర్స్ యూనిక్యూ ఎంటర్‌ప్రైజెస్ మరియు ఇతరుల మధ్య ఓ.ఎ.నెం.155/2008లో తేది.26.09.2009న రికవరీ సర్టిఫికేట్ నెం.99/2012 జారీ చేయబడినవి. బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థల కారణంగా చెల్లించాల్సిన రుణాల రికవరీ చట్టం 1993లోని సెక్షన్ 19లోని సబ్-సెక్షన్(22) కింద గౌరవ ప్రిసైడింగ్ ఆఫీసర్, డెట్ రికవరీ ట్రిబ్యునల్ (కేరళ & లక్షద్వీప్) ఎర్నాకులం ద్వారా యూనిక్యూ ఎంటర్‌ప్రైజెస్ మరియు ఇతరులు జారీ చేయబడ్డాయి మరియు అమలు కోసం ఈ ట్రిబ్యునల్‌కు బదిలీ చేయబడింది.

2. ఆదాయ పన్ను చట్టం 1961కు రెండవ మరియు మూడవ షెడ్యూళ్ళ క్రింద రికవరీ సర్టిఫికెట్‌లో నిర్దేశపరచిన రూ.1,32,21,227.37 పై (అక్షరాల ఒక కోటి ముప్పై రెండు లక్షల ఇరవై ఒక వెయ్యి రెండు వందల ఇరవై ఏడు రూపాయల ముప్పై ఏడు పైసలు మాత్రమే) మరియు వడ్డీ, వ్యయాలు వగైరా దిగువ తెలిపిన సర్టిఫికెట్ డెట్టార్స్ నుండి రాబట్టుకొనుటకు ఆర్.పి.నెం.62/2009లో దిగువ సంతకందారు రికవరీ ప్రొసీడింగ్స్ ప్రారంభించినారు.
1. మెస్సర్స్ యూనిక్యూ ఎంటర్‌ప్రైజెస్, 6/218, మన్నాత్ హౌస్, జయంతి రోడ్, మారాడు గ్రామం, కనయన్నూర్ తాలూక, యర్నాకులం జిల్లా-682304, కేరళ, ప్రాతినిధ్యం వహించు మేనేజింగ్ పార్ట్‌నర్ జి.పద్మావతి. ... సర్టిఫికెట్ హోల్డర్ నెం.1
2. జి.పద్మావతి, భర్త: జి.శ్రీనివాస్, మేనేజింగ్ పార్ట్‌నర్, మెస్సర్స్ యూనిక్యూ ఎంటర్‌ప్రైజెస్, 6/218, మన్నాత్ హౌస్, జయంతి రోడ్, మారాడు గ్రామం, కనయన్నూర్ తాలూక, యర్నాకులం జిల్లా-682304, కేరళ. ... సర్టిఫికెట్ హోల్డర్ నెం.2
3. జి.భాస్కర్ నారాయన్, తండ్రి: జి.శ్రీనివాస్, పార్ట్‌నర్, మెస్సర్స్ యూనిక్యూ ఎంటర్‌ప్రైజెస్, 6/218, మన్నాత్ హౌస్, జయంతి రోడ్, మారాడు గ్రామం, కనయన్నూర్ తాలూక, యర్నాకులం జిల్లా-682304, కేరళ. ... సర్టిఫికెట్ హోల్డర్ నెం.3
4. జి.చంద్ర కిరణ్, తండ్రి: జి.శ్రీనివాస్, పార్ట్‌నర్, మెస్సర్స్ యూనిక్యూ ఎంటర్‌ప్రైజెస్, 6/218, మన్నాత్ హౌస్, జయంతి రోడ్, మారాడు గ్రామం, కనయన్నూర్ తాలూక, యర్నాకులం జిల్లా-682304, కేరళ. ... సర్టిఫికెట్ హోల్డర్ నెం.4
5. జి.శ్రీనివాస్ @ శ్రీనివాసులు, తండ్రి: జి.శ్రీనివాస్, పార్ట్‌నర్, మెస్సర్స్ యూనిక్యూ ఎంటర్‌ప్రైజెస్, 6/218, మన్నాత్ హౌస్, జయంతి రోడ్, మారాడు గ్రామం, కనయన్నూర్ తాలూక, యర్నాకులం జిల్లా-682304, కేరళ. ... సర్టిఫికెట్ హోల్డర్ నెం.5
6. చేగు కనకమహాలక్ష్మి, భర్త: రాజమన్నార్ (లేటు), 27-23-303, బందర్ రోడ్, విజయవాడ ... సర్టిఫికెట్ హోల్డర్ నెం.6

3. ఆదాయ పన్ను చట్టం 1961కు రెండవ మరియు మూడవ షెడ్యూళ్ళ క్రింద రికవరీ సర్టిఫికెట్‌లో నిర్దేశపరచిన రూ.1,08,74,282/-లు (అక్షరాల ఒక కోటి ఎనిమిది లక్షల డెబ్బై నాలుగు వేల రెండు వందల ఎనభై రెండు రూపాయలు మాత్రమే) మరియు వడ్డీ, వ్యయాలు వగైరా దిగువ తెలిపిన సర్టిఫికెట్ డెట్టార్స్ నుండి రాబట్టుకొనుటకు ఆర్.పి.నెం.99/2012లో దిగువ సంతకందారు రికవరీ ప్రొసీడింగ్స్ ప్రారంభించినారు.
1. మెస్సర్స్ యూనిక్యూ ఎంటర్‌ప్రైజెస్, 6/218, మన్నాత్ హౌస్, జయంతి రోడ్, మారాడు గ్రామం, కనయన్నూర్ తాలూక, యర్నాకులం జిల్లా-682304, కేరళ, ప్రాతినిధ్యం వహించు మేనేజింగ్ పార్ట్‌నర్ జి.పద్మావతి. ... సర్టిఫికెట్ హోల్డర్ నెం.1
2. జి.పద్మావతి, భర్త: జి.శ్రీనివాస్, మేనేజింగ్ పార్ట్‌నర్, మెస్సర్స్ యూనిక్యూ ఎంటర్‌ప్రైజెస్, 6/218, మన్నాత్ హౌస్, జయంతి రోడ్, మారాడు గ్రామం, కనయన్నూర్ తాలూక, యర్నాకులం జిల్లా-682304, కేరళ. ... సర్టిఫికెట్ హోల్డర్ నెం.2
3. జి.భాస్కర్ నారాయన్, తండ్రి: జి.శ్రీనివాస్, పార్ట్‌నర్, మెస్సర్స్ యూనిక్యూ ఎంటర్‌ప్రైజెస్, 6/218, మన్నాత్ హౌస్, జయంతి రోడ్, మారాడు గ్రామం, కనయన్నూర్ తాలూక, యర్నాకులం జిల్లా-682304, కేరళ. ... సర్టిఫికెట్ హోల్డర్ నెం.3
4. జి.చంద్ర కిరణ్, తండ్రి: జి.శ్రీనివాస్, పార్ట్‌నర్, మెస్సర్స్ యూనిక్యూ ఎంటర్‌ప్రైజెస్, 6/218, మన్నాత్ హౌస్, జయంతి రోడ్, మారాడు గ్రామం, కనయన్నూర్ తాలూక, యర్నాకులం జిల్లా-682304, కేరళ. ... సర్టిఫికెట్ హోల్డర్ నెం.4
5. జి.శ్రీనివాస్ @ శ్రీనివాసులు, తండ్రి: జి.శ్రీనివాస్, పార్ట్‌నర్, మెస్సర్స్ యూనిక్యూ ఎంటర్‌ప్రైజెస్, 6/218, మన్నాత్ హౌస్, జయంతి రోడ్, మారాడు గ్రామం, కనయన్నూర్ తాలూక, యర్నాకులం జిల్లా-682304, కేరళ. ... సర్టిఫికెట్ హోల్డర్ నెం.5
6. చేగు కనకమహాలక్ష్మి, భర్త: రాజమన్నార్ (లేటు), 27-23-303, బందర్ రోడ్, విజయవాడ ... సర్టిఫికెట్ హోల్డర్ నెం.6

4. ఆర్.పి.నెం.62/2009లో బకాయి మొత్తం తేది.13.08.2004 నాటికి రూ.1,34,47,250.37 పై (తేది.13.08.2004 వరకు లెక్కించబడిన వడ్డీ) మరియు ఆర్.పి.నెం.99/2012లో బకాయి మొత్తం తేది.06.07.2023 నాటికి రూ.2,59,41,143.81 పై (తేది.06.07.2023 వరకు లెక్కించబడిన వడ్డీ) మరియు భవిష్య వడ్డీ, ఖర్చులు మరియు రికవరీ ప్రొసీడింగ్స్‌లో జరిగే / చేయవలసిన ఖర్చులు.
5. కాంట్రీ, సర్వీస్ ప్రొవైడర్ యొక్క https://www.auctiontiger.net వెబ్‌సైట్ ద్వారా "ఆన్‌లైన్ ఇ-ఆక్షన్ సేల్"ని స్వీకరించడం ద్వారా రికవరీ సర్టిఫికేట్ సంతృప్తికరంగా ఇక్కడ పేర్కొన్న సర్టిఫికేట్ రుణగ్రస్తుల షెడ్యూల్ ఆస్తుల విక్రయానికి దిగువ సంతకం ఆర్డర్ చేయబడింది. వేలం తేదీ, బిడ్ ఫారమ్‌ను సమర్పించడానికి చివరి తేదీ, రిజర్వ్ ధర, ధరావత్తు, బిడ్ పెంపు మొత్తం మరియు వేలం సమయం వివరాలు ప్రతి వస్తువు/ఆస్తి షెడ్యూల్‌పై ఇక్కడ పేర్కొనబడ్డాయి:

బిడ్స్ సమర్పించుటకు చివరి తేది: 05.12.2023 (సాయంత్రం 4.00 గంటలకు)
వేలం తేది: 07.12.2023

షెడ్యూల్ & ఐటమ్ నెం.	ఆస్తి విస్తీర్ణము	రిజర్వు ధర (రూపాయలలో)	ధరావత్తు (రూపాయలలో)	బిడ్ పెంపుదల మొత్తము	వేలము సమయము
షెడ్యూల్-ఎ లోని ఐటమ్ నెం.1	ఎ.15.86 సెంట్లు వ్యవసాయ భూమి	1,08,00,000/-	10,80,000/-	1,00,000/-	ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు
షెడ్యూల్-ఎ లోని ఐటమ్ నెం.2	ఎ.3.15 సెంట్లు వ్యవసాయ భూమి	27,00,000/-	2,70,000/-	25,000/-	
షెడ్యూల్-బి	ఎ.10.43 సెంట్లు వ్యవసాయ భూమి	1,02,60,000/-	10,26,000/-	1,00,000/-	

*వేలం సమయం - ప్రతి ఒక్కటి 5 నిమిషాల ఆటో పొడిగింపు నిబంధనతో అంటే ఇ-వేలం ముగింపు సమయం ఒక్కొక్కటి 5 నిమిషాలు పొడిగించబడుతుంది, వేలం ముగిసే ముందు వేలం వేస్తే.
6. విక్రయంలో, సేవా ప్రదాత యొక్క https://www.auctiontiger.net వెబ్‌సైట్ ద్వారా "ఆన్‌లైన్ ఇ-వేలంలో పాల్గొనడానికి ప్రజలను ఆహ్వానించారు. సర్వీస్ ప్రొవైడర్ చిరునామా వివరాలు: మెస్సర్స్ ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్ (ఆక్షన్ టైగర్), సంప్రదింపు వ్యక్తి: శ్రీ ప్రవీణ్ కుమార్ థెవార్, సంప్రదింపు నంబర్. 97227 78828, ఇ-మెయిల్ ఐడి: praveen.thevarfiaauctiontiger.net లేదా kerala@auctiontiger.net.
7. ఇ-వేలం విక్రయానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం https://www.auctiontiger.net వెబ్‌సైట్ ద్వారా పాల్గొనడానికి ఉద్దేశించిన పాల్గొనేవారు/బిడ్‌దారులకు సూచించబడింది మరియు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, యూజర్ ఐడి, పాస్‌వర్డ్ కోసం సర్వీస్ ప్రొవైడర్‌ను కూడా సంప్రదించవలసి ఉంటుంది. సహాయం, విధానం, ఇ-వేలం మొదలైన వాటి గురించి ఆన్‌లైన్ శిక్షణ, వారి బిడ్ ఫారమ్‌లను సమర్పించడం మరియు ఇ-వేలం విక్రయ ప్రక్రియలలో పాల్గొనడం.
8. ఉద్దేశించిన పాల్గొనేవారు ధరావత్తు మొత్తాన్ని RTGS/NEFT/Fundsల ద్వారా ఖాతా నెం.012511010000027 క్రెడిట్‌కి బదిలీ చేయాలి, ఖాతా పేరు: డిఆర్‌టి అధికారి, బ్యాంక్ & బ్రాంచ్: యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఇ-ఆంధ్రా బ్యాంక్), యూనియన్ MSME ఫస్ట్ బ్రాంచ్, యర్నాకులం, IFSC కోడ్: UBIN0801259 మరియు పైన పేర్కొన్న పట్టికలో పేర్కొన్న చివరి తేదీలో లేదా అంతకు ముందు ఇఎండి, పాన్‌కార్డ్, చిరునామా & ఐడి ప్రూఫ్ యొక్క డిపాజిట్ రుజువుతో అవసరమైన వివరాలతో బిడ్ ఫారమ్‌లను ఆన్‌లైన్‌లో సమర్పించండి మరియు బిడ్ ఫారమ్ యొక్క హార్డ్ కాపీని కూడా పంపండి. 29.11.2023 సాయంత్రం 4.00 గంటలలోపు చేరుకోవడానికి దిగువ సంతకం చేసిన వారికి రిజిస్టర్డ్ పోస్ట్/స్పీడ్ పోస్ట్/కొరియర్ ద్వారా పైన పేర్కొన్న పత్రాల స్వీయ-ధృవీకరించబడిన కాపీలతో పాటు పూరించండి. తపాలా జాప్యాలను పట్టించుకోవడం లేదు.
9. వేలంలో పాల్గొనాలనుకునేవారు శ్రీ అశోక్ వి నారాయణ్, చీఫ్ మేనేజర్, (సంప్రదించు నెం.9324372641 మరియు ల్యాండ్ లైన్: 0484-2376920), ఈ-మెయిల్: ubin0801259@unionbankofindia.bank లేదా lawernakulam@unionbankofindia.bank రెండు ఆస్తులను తనిఖీ చేయడం, టైటిల్ డీడ్‌ల కాపీలు మరియు తాజా ఎన్‌కంబరెన్స్ సర్టిఫికేట్‌లను పరిశీలించడం మరియు వేలం విక్రయం కింద ఉన్న ఆస్తి టైటిల్ గురించి సంతృప్తి చెందడం. బ్యాంక్ యొక్క బ్రాంచ్ హెడ్ ఆస్తిని మరియు సంబంధిత టైటిల్ డీడ్ పత్రాలను విజయవంతమైన బిడ్డర్‌కు అందజేస్తారు, ఎవరికి అనుకూలంగా అమ్మకానికి ఆమోదం లభిస్తుందో ఆ క్రింద సంతకం చేసినవారు ధృవీకరించబడతారు.

ఆస్తి వివరణ

షెడ్యూలు - ఎ : 2వ ప్రతివాది తనఖా చేసిన మరియు అమ్మకం దస్తావేజు నెం.4099, తేది.26-09-1964 ప్రకారం గల ఆస్తి.
ఐటమ్ నెం.1 : రిజిస్ట్రేషన్ జిల్లా : గుంటూరు, సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా : అమ్మనబ్రోలు, గ్రామం : మోటుపల్లి, పట్టా నెం. : 257, సర్వే నెం.264, విస్తీర్ణం : ఎకరా 15., 86 సెంట్లు.
ఆస్తి వివరణ : గుంటూరు జిల్లా (ప్రస్తుతము ప్రకాశం జిల్లాలోని), అమ్మనబ్రోలు సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, మోటుపల్లి గ్రామం లోని సర్వే నెం.264 మరియు పట్టా నెం.257 క్రింద గల 94 ఎకరము 69 సెంట్లులో 15 ఎకరములు మరియు 86 సెంట్లు విస్తీర్ణం గల యావదాస్తి.
ఐటమ్ నెం.2 : రిజిస్ట్రేషన్ జిల్లా : గుంటూరు, సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా : చీరాల, గ్రామం : వేటపాలెం, పట్టా నెం. : 589, సర్వే నెం.243/1, విస్తీర్ణం : ఎకరా 3. 15 సెంట్లు.
ఆస్తి వివరణ : గుంటూరు జిల్లా (ప్రస్తుతము ప్రకాశం జిల్లాలోని), చీరాల సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, వేటపాలెం గ్రామం లోని సర్వే నెం.243/1 మరియు పట్టా నెం.589 క్రింద గల 3 ఎకరముల 15 సెంట్లు విస్తీర్ణం గల యావదాస్తి.
షెడ్యూలు-బి : 5వ ప్రతివాది తనఖా చేసిన మరియు పార్టీషన్ దస్తావేజు నెం.782/1953, తేది.04-09-1953 ప్రకారం గల ఆస్తి. రిజిస్ట్రేషన్ జిల్లా : గుంటూరు, సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా : చీరాల, తాలూకా : బాపట్ల, గ్రామం : కొడవలిపాలెం.
సర్వే నెం.290/6 - విస్తీర్ణం : ఎ.1.20 సెంట్లు, సర్వే నెం.290/1బి-విస్తీర్ణం : 0.23 సెంట్లు, సర్వే నెం.290/7-విస్తీర్ణం : ఎ.4.70 సెంట్లు, సర్వే నెం.512/1-విస్తీర్ణం : ఎ.4.30 సెంట్లు
ఆస్తి వివరణ : ఆం.ప్ర. లోని చీరాల తాలూకా లోని కొడవలిపాలెం లోని ఎ.10.43 సెంట్లు విస్తీర్ణం గల మెట్ట వ్యవసాయ భూమి. (సర్వే నెం.290/6 లోని ఎ.1.20 సెంట్లు, సర్వే నెం.290/1బి ఎ.0.23 సెంట్లు, సర్వే నెం.290/7 లోని ఎ.4.70 సెంట్లు మరియు సర్వే నెం.512/1 లోని ఎ.4.30 సెంట్లు)
"బి" షెడ్యూలు లోని ఐటమ్ నెం.1 లో వివరించిన మద్రాస్, పాకలపేట, సబ్ రిజిస్ట్రీ యొక్క పార్టీషన్ డీడ్ నెం : 782/1953 ప్రకారం 5వ ప్రతివాది యజమానిగా ఉన్నారు.

10 అక్టోబర్, 2023న విశాఖపట్నం వద్ద ఈ ట్రిబ్యునల్ సీలుతో నాచే స్వయముగా ఇవ్వబడెనది.
(జి.యస్.యస్.వి.యస్.కె.బంగార్రాజు
రికవరీ ఆఫీసర్ - 2, డెబ్ట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం